# ఏపీ డీఈఈ సెట్ 2016 మాదిరి ప్రశ్నపత్రం

మొత్తం ప్రశ్నల సంఖ్య: **100** గరిష్ఠ మార్కులు: **100** సమయం: **2½** గంటలు

**పార్ట్-ఎ (60 మార్కులు)**

## జనరల్ నాలెడ్జ్

**1.** 2011 గణాంకాల ప్రకారం భారతదేశ అక్షరాస్యతా రేటు ఎంత?

1) 67.65% 2) 68.96%
3) 72.04% 4) 74.04%

**2.** కింది వాటిలో జపాన్ కరెన్సీ ఏది?

1) కోలాన్ 2) యెన్
3) ఫోరింట్ 4) రియల్

**3.** 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ' గీతాన్ని రాసిందెవరు?

1) రవీంద్రనాథ్ ఠాగూర్
2) బంకించంద్ర ఛటర్జీ
3) శంకరంబాడి సుందరాచారి
4) గరిమెళ్ల సత్యనారాయణ

**4.** 'బిగ్ యాపిల్' అని ఏ నగరాన్ని పిలుస్తారు?

1) లండన్ 2) న్యూయార్క్
3) శాన్‌ఫ్రాన్సిస్కో 4) పారిస్

**5.** జలాంతర్గామిలో ఉన్నవారు సముద్ర ఉపరితలంపై ఉన్న వస్తువులను చూసేందుకు ఉపయోగించే పరికరం ఏది?

1) పెరిస్కోప్ 2) స్ట్రాబోస్కోప్
3) టెలిస్కోప్ 4) హైడ్రోస్కోప్

## టీచింగ్ ఆప్టిట్యూడ్

**6.** కింది వాటిలో ప్రధానోపాధ్యాయుడి ముఖ్య విధి ఏమిటి?

1) పాఠశాలలో విద్యార్థులను చేర్చుకోవడం
2) తోటి ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయుడిగా ఉండటం
3) పాఠశాల రికార్డులను సంరక్షించడం
4) పాఠశాలలో క్రమశిక్షణను అమలు చేయడం

**7.** NCERTని ఏ సంవత్సరంలో స్థాపించారు?

1) 1961 2) 1968
3) 1972 4) 1974

**8.** విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవడానికి ఉపయోపడేవి ఏవి?

1) రాజకీయాలు 2) వక్తృత్వ పోటీలు
3) అధ్యయన అంశాలు 4) పాఠశాల ఎన్నికలు

**9.** 'ఉపాధ్యాయ దినోత్సవం'ను ఎప్పుడు నిర్వహించుకుంటారు?

1) ఆగస్టు 15 2) నవంబర్ 6
3) సెప్టెంబర్ 5 4) డిసెంబర్ 7

**10.** ప్రస్తుత విద్యా విధానం ఏ రకమైంది?

1) సమాజ కేంద్రీకృత విద్య
2) విద్యార్థి కేంద్రీకృత విద్య
3) ఉపాధ్యాయ కేంద్రీకృత విద్య
4) పాఠశాల కేంద్రీకృత విద్య

## తెలుగు

**11.** 'కేయూరబాహు చరిత్ర' అనే కావ్యానికి మూలగ్రంథం ఏది?

1) కొండు భట్టీయం 2) అనుభవసారం
3) విద్దసాల భంజిక 4) పండితారాధ్య చరిత్ర

**12.** 'గోలకొండ పత్రిక'ను స్థాపించిందెవరు?

1) సురవరం ప్రతాపరెడ్డి
2) ముట్నూరి కృష్ణారావు
3) రాజా రామ్మోహన్‌రాయ్

4) కందుకూరి వీరేశలింగం

**13.** ఆధునిక కవుల్లో రచనలకు, భావార్థాలకు పీట వేసిన కవి ఎవరు?

1) సోమశేఖర శర్మ 2) చేకూరి వేమకవి
3) అనంత కృష్ణ శర్మ 4) బాలగంగాధర్ తిలక్

**14.** 'నాటకం' ప్రక్రియను ఆధునికంగా దేనితో పోల్చవచ్చు?

1) కథానిక 2) సినిమా
3) కవిత 4) సీరియల్

**15.** వ్యక్తిని లేదా వ్యవస్థను విమర్శించడం ఏ ప్రక్రియలో సాధారణం?

1) పీఠిక 2) వ్యాఖ్య
3) గల్పిక 4) స్కెచ్

**16.** 'శ్రుతి ఆట ఆడి, అన్నం తిన్నది' – ఇది ఏ రకమైన వాక్యం?

1) సామాన్య వాక్యం 2) సంశ్లిష్ట వాక్యం
3) ఏక వాక్యం 4) సంయుక్త వాక్యం

**17.** 'పిరదౌసి', 'గబ్బిలం' ఎవరి రచనలు?

1) రాయప్రోలు సుబ్బారావు
2) విశ్వనాథ సత్యనారాయణ
3) దేవులపల్లి కృష్ణశాస్త్రి
4) గుర్రం జాషువా

**18.** గోరాశాస్త్రి నిర్వహించిన శీర్షిక పేరు?

1) ఆషామాషీ 2) వినాయకుడి వీణ
3) పుణ్యభూమి 4) మాణిక్యవీణ

**19.** కింది వాటిలో 'భూరూహం' పర్యాయపదం?

1) గుంపు 2) నీడము
3) చెట్టు 4) నభము

**20.** కింది వాటిలో భూత కాలిక అసమాపక క్రియ ఏది?

1) తిని 2) చూస్తే
3) వింటూ 4) వెళ్లెను

## ఇంగ్లిష్

**21.** "May I come in?"
*This sentence expresses:*
1) A command 2) A request
3) An allowance 4) Seeking permission

**22.** She said to him, "You are not my friend".
*The indirect form of the above sentence is:*
1) She told him that you are not my friend.
2) She told him that I am not her friend.
3) She told him that he is not her friend.
4) She told him that he was not her friend.

**23.** As long as I sat on the chair in his house, I felt like I sat on _____
1) a furnace 2) a pan
3) thorns 4) 2 or 3

**24.** Choose the correct spelt word from the following.
1) Acquaintance 2) Acquittence
3) Acquitance 4) Acquaintence

**25.** I got substantial amount of help from them.
*The underlined word means:*
1) Ample 2) Enough
3) Meager 4) Moderate

**26.** Please fill ____ this application if you are interested in the job.
1) up 2) out 3) with 4) on

**27.** Imagine that you are writing a letter to your friend. How do you subscribe?
1) Yours sincerely 2) Yours truly
3) Yours faithfully 4) Yours lovingly

**28.** I completed the work extremely well though it was not my cup of tea.
*The idiom "my cup of tea" here means:*
1) Thing/s of interest and liking
2) Thing/s of hatred and disliking
3) Thing/s with great difficulty
4) Thing/s with no interest

**29.** Scarcely had he stepped on the platform when he was arrested by the police.
*This sentence means:*
1) He didn't step on the platform when he was arrested by the police
2) He was arrested by the police before he stepped on the platform
3) No sooner did he step on the platform than he was arrested by the police
4) As soon as he steps on the platform he was arrested by the police

**30.** Indian produce came ___ pressure from foreign competition.
*Choose the correct particle.*
1) under 2) with 3) to 4) through

www.sakshieducation.com

## మ్యాథమెటిక్స్

**31.** 0.363636.....ను $\frac{p}{q}$ రూపంలో రాస్తే p+q విలువ ఎంత?

1) 135 2) 45 3) 15 4) 7

**32.** రాజు, రవి ప్రస్తుత వయసుల నిష్పత్తి 7 : 5. పదేళ్ల తర్వాత వారి వయసుల నిష్పత్తి 9 : 7. అయితే రవి ప్రస్తుత వయసు ఎన్ని సంవత్సరాలు?

1) 35 2) 30 3) 25 4) 20

**33.** సమాన వ్యాసార్ధం 7 సెం.మీ. ఉన్న నాలుగు నాణేలు ఒకదానికొకటి బాహ్యంగా స్పర్శించుకుంటు న్నాయి. అయితే ఆ నాణేల మధ్య ఏర్పడే ఖాళీ స్థలం వైశాల్యం ఎంత (చ.సెం.మీ.లలో)?

1) 35 2) 7 3) 10.5 4) 21

**34.** కింది పటంలో $l$ // m. n తిర్యగ్రేఖ. $\overline{AC}, \overline{BD}$లు $\angle A, \angle B$ ల కోణ సమద్విఖండన రేఖలు అయితే a విలువ ఎంత?




1) 30° 2) 45° 3) 60° 4) 15°

**35.** ΔABCలో D, E, Fలు భుజాల మధ్య బిందువులు. ΔDEF వైశాల్యం16 చ.సెం.మీ. అయితే ΔABC వైశాల్యం ఎంత (చ.సెం.మీ.లలో)?

1) 4 2) 16 3) 32 4) 64

**36.** 10 సెం.మీ. వ్యాసార్ధం ఉన్న అర్ధ గోళం సంపూర్ణ తల వైశాల్యం ఎంత?

1) 356 చ.సెం.మీ. 2) 486 చ.సెం.మీ.

3) 942 చ.సెం.మీ. 4) ఏదీకాదు

**37.** ఒక రాంబస్‌లో కర్ణాల పొడవులు వరసగా 12 సెం.మీ., 16 సెం.మీ. దాని ఆసన్న భుజాల మధ్య బిందువులను వరస క్రమంలో కలిపితే ఏర్పడే పటం వైశాల్యం ఎంత (చ.సెం.మీ.ల్లో)?

1) 24 2) 48 3) 64 4) 72

**38.** కింది వాటిలో సరైంది ఏది?

1) $(A - B) \cap (B - A) = \phi$

2) $(A - B) \cup (B - A) = (A \cup B) - (A \cap B)$

3) A, Bలు వియుక్త సమితులైతే

$n(A \cup B) = n(A) + n(B)$

4) పైవన్నీ

**39.** $(k-3)x+3y = k$, $kx+ky = 12$ సమీకరణాల జతకు అనంత సాధనలు ఉంటే k విలువ ఎంత?

1) –6 2) 6 3) –4 4) 5

**40.** $\frac{-2}{7}, x, \frac{-7}{2}$ లు గుణశ్రేఢిలో ఉంటే $x$ విలువ ఎంత?

1) ± 1 2) ± 2 3) ± 3 4) ± 4

## బయాలజీ

**41.** 'కరోలస్ లిన్నేయస్'ను ఏ శాస్త్రానికి పితామహు డిగా పేర్కొంటారు?

1) ఆవరణ శాస్త్రం 2) వర్గీకరణ శాస్త్రం

3) ఎంటమాలజీ 4) జన్యుశాస్త్రం

**42.** టానింగ్ వల్ల ఎక్కువగా ఉత్పత్తి అయ్యే పదార్థం ఏది?

1) కెరాటిన్ 2) మెలనిన్

3) ఫైబ్రాయిన్ 4) 2, 3

**43.** మైకోటాక్సిన్లు మానవ శరీరంలో ఏ వ్యవస్థపై ప్రభావం చూపుతాయి?

1) జీర్ణ వ్యవస్థ 2) మూత్ర వ్యవస్థ

3) నాడీ వ్యవస్థ 4) 1, 3

**44.** సంకర తేజాన్ని మొదటగా గుర్తించింది ఎవరు?

1) మెండల్ 2) ఇయన్ వెల్మెట్

3) కోల్‌రూటర్ 4) మోర్గాన్

www.sakshieducation.com

**45.** 'ఫ్రెజివాల్‌స్కీ' జాతి జీవులను వేటికి పూర్వ జీవులుగా భావిస్తారు?

1) మేక 2) గుర్రం 3) గొర్రె 4) పంది

## భౌతిక, రసాయన శాస్త్రం

**46.** బల్బులోని ఫిలమెంట్‌ను ఏ పదార్థంతో తయారు చేస్తారు?

1) టంగ్‌స్టన్ 2) రాగి
3) వెండి 4) తగరం

**47.** పూటాకార దర్పణం వక్రతా వ్యాసార్థం ఏ విధంగా ఉంటుంది?

1) రుణాత్మకం 2) 0
3) 1 4) ధనాత్మకం

**48.** భూకంపం వల్ల విడుదలయ్యే శక్తిని కొలిచే పరికరం ఏది?

1) భూకంప స్కేలు 2) రిక్టర్ స్కేలు
3) భూకంపలేఖిని 4) ఐరన్ స్కేలు

**49.** మానవ రక్తం pH విలువ ఎంత?

1) 2.4 – 3.6 2) 4.6 – 5.5
3) 4.8 – 7.5 4) 7.32 – 7.45

**50.** యూరియా అణు ఫార్ములా?

1) $CH_3COCH_3$ 2) $NH_2CONH_2$
3) $CH_2COCH_2$ 4) $CH_3CONH_2$

## సోషల్ స్టడీస్

**51.** ఫ్రాన్స్‌లో డైరెక్టరీ పాలనను రద్దు చేసిన నియంత ఎవరు?

1) నెపోలియన్ 2) హిట్లర్
3) పదో చార్లెస్ 4) ముస్సోలిని

**52.** 'ఎర్త్' (Earth) అనే పదానికి అర్థం ఏమిటి?

1) పొడి నేల 2) మట్టి
3) నేల 4) పైవన్నీ

**53.** 'విద్య' ఏ జాబితాలో ఉంది?

1) కేంద్ర జాబితా 2) రాష్ట్ర జాబితా
3) ఉమ్మడి జాబితా 4) అవశిష్టాధికారం

**54.** ధరల్లో వచ్చిన మార్పులను కొలవడానికి ఉపయోగించే సూచిక ఏది?

1) వినియోగ సూచిక 2) ధరల సూచిక
3) వ్యయ సూచిక 4) ఉత్పత్తి సూచిక

**55.** ఐరోపా నావికుడైన వాస్కోడిగామా సముద్ర మార్గం ద్వారా భారతదేశాన్ని చేరుకున్న సంవత్సరం ఏది?

1) 1490 2) 1690 3) 1688 4) 1498

**56.** ద్రవ్యోల్బణాన్ని తగ్గించడానికి ప్రభుత్వం చేపట్టిన చర్య ఏమిటి?

1) కొరత వస్తువుల దిగుమతి
2) అక్రమ నిల్వలపై దాడి
3) ద్రవ్య సరఫరా తగ్గింపు
4) పైవన్నీ

**57.** మీరు తూర్పు నుంచి పడమరకు ప్రయాణిస్తున్నప్పుడు ఒక డిగ్రీ రేఖాంశానికి ఎన్ని నిమిషాలు కోల్పోతారు?

1) 2 నిమిషాలు 2) 3 నిమిషాలు
3) 4 నిమిషాలు 4) 5 నిమిషాలు

**58.** భారతదేశంలో మొదటి సాధారణ ఎన్నికలను ఏ సంవత్సరంలో నిర్వహించారు?

1) 1947 2) 1950 3) 1952 4) 1955

**59.** గృహ హింస నుంచి మహిళలకు రక్షణ కల్పించే చట్టాన్ని ఏ సంవత్సరం నుంచి అమల్లోకి తీసుకువచ్చారు?

1) 2004 2) 2005 3) 2006 4) 2008

**60.** 'ఇటలీలో పునరుజ్జీవ నాగరికత' అనే గ్రంథాన్ని రచించిందెవరు?

1) జాకబ్ బర్క్ హర్ట్ 2) కాస్టాడ్రఫెడీల్
3) గెర్హాటర్ మెర్కేటర్ 4) పీటర్ బర్క్

www.sakshieducation.com

**పార్ట్ - బి (40 మార్కులు)**

## సోషల్ స్టడీస్ (ఆప్షనల్)

**61.** జీవిత పరిణామ దశలు ఏ దశతో ప్రారంభమవుతాయి?
1) హోమో ఎరక్టస్ 2) రామాపిథికస్
3) ఆస్ట్రోపిథికస్ 4) నియాన్‌డెర్తల్

**62.** ప్రపంచంలో మొదటిసారి ప్రజాస్వామ్య పాలన అనేది ఎవరితో మొదలైంది?
1) అమెరికన్లు 2) గ్రీకులు
3) రోమన్లు 4) భారతీయులు

**63.** మెక్సికో ప్రస్తుత ప్రభుత్వ చిహ్నం ఏది?
1) అజెటిక్ దేవత 2) ఇన్‌కాస్ దేవత
3) సూర్యుడు 4) మాయా ప్రజల దేవత

**64.** ప్రముఖ గాయకుడు 'తాన్‌సేన్' ఎవరి ఆస్థానంలో ఉండేవారు?
1) షాజహాన్ 2) షేర్ షా
3) అక్బర్ 4) జహంగీర్

**65.** పురాతన వస్తువుల గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని ఏమంటారు?
1) మానవ శాస్త్రం 2) పురావస్తు శాస్త్రం
3) జీవశాస్త్రం 4) భూగోళ శాస్త్రం

**66.** తీర్థంకరులు ఏ మతానికి చెందినవారు?
1) జైనం 2) బౌద్ధం
3) క్రైస్తవం 4) హిందూ

**67.** పేపర్ కరెన్సీని వాడుకలోకి తెచ్చిన రాజ వంశం ఏది?
1) మింగ్ 2) సుంగ్
3) మంచూ 4) టాంగ్

**68.** ప్రాచీన నాగరికతలకు పుట్టినిల్లుగా వేటిని అభివర్ణిస్తారు?
1) తీర ప్రాంతాలు 2) పర్వత ప్రాంతాలు
3) పీఠభూములు 4) నదీ లోయలు

**69.** సిక్కు మత స్థాపకుడైన నానక్‌ను ప్రభావితం చేసినవారెవరు?
1) కబీర్ 2) విఠల్‌నాథ్
3) చైతన్య 4) రామానంద్

**70.** తొలి లోహ యుగం నాటికి ఇతర సమాజాలపై ఆధిపత్యం కలిగి ఉన్న వారెవరు?
1) ఇరానియన్లు 2) మెసపటోమియన్లు
3) చైనీయులు 4) 1, 2

**71.** జపాన్‌లోని హిరోషిమా, నాగసాకి నగరాలపై అణుబాంబు ప్రయోగించిన దేశం?
1) రష్యా 2) బ్రిటన్ 3) ఫ్రాన్స్ 4) అమెరికా

**72.** కింది వాటిలో నగరీకరణకు పేరు పొందిన తొలి నాగరికత ఏది?
1) ఈజిప్ట్ నాగరికత 2) సింధూ నాగరికత
3) మయా నాగరికత 4) మెసపటోమియా

**73.** గుర్రం అవశేషాలు ఏ ప్రాంతంలో బయటపడ్డాయి?
1) సుర్కటోడ 2) లోథాల్
3) కాలీభంగన్ 4) హరప్పా

**74.** రామాయణం, మహాభారతాలను ఏ భాషలో రాశారు?
1) ప్రాకృతం 2) సంస్కృతం
3) ద్రావిడం 4) తెలుగు

**75.** కింది వాటిలో రాజ్యసభకు సంబంధించి సరి కానిది ఏది?
1) శాశ్వత సభ 2) సమాఖ్య సభ
3) ఎగువ సభ 4) ప్రజాప్రతినిధుల సభ

**76.** 'జాతుల స్వయం నిర్ణయాధికార సిద్ధాంతం'ను రూపొందించింది ఎవరు?
1) అబ్రహం లింకన్ 2) ఉడ్రో విల్సన్
3) గార్నర్ 4) బ్లంటిషిల్లీ

**77.** భారతదేశానికి రాష్ట్రపతిగా పని చేసిన తొలి ముస్లిం వ్యక్తి ఎవరు?
1) జాకీర్ హుస్సేన్
2) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్
3) ఎ.పి.జె. అబ్దుల్ కలామ్
4) హమీద్ అన్సారీ

**78.** ప్రతి వ్యక్తికీ ఏది అందుబాటులో ఉండటం వల్ల సమాజ వికాసం సాధ్యమవుతుంది?
1) స్నేహ భావం
2) సామాజిక స్పృహ

3) సంక్షేమ కార్యక్రమాలు

4) కనీస అవసరాలు

**79.** పౌరుల మొదటి పాఠశాల ఏది?

1) కుటుంబం 2) సమాజం

3) కులం 4) మతం

**80.** సహకారం, త్యాగం, సానుభూతి, విశాల దృక్పథాల పెంపుదల మొదలైన లక్షణాలు ఏ రకమైన కుటుంబానికి సంబంధించినవి?

1) పెద్ద కుటుంబం

2) వ్యష్టి కుటుంబం

3) సమష్టి కుటుంబం

4) అన్ని రకాల కుటుంబాలు

**81.** కింది వాటిలో సమాజాభివృద్ధి కోసం అమలు చేస్తున్న ఉపాధి కల్పనా కార్యక్రమం ఏది?

1) వృద్ధాప్య ఫించను

2) స్వర్ణజయంతి గ్రామరోజ్‌గార్ యోజన

3) ఆపద్బంధు

4) వాటర్‌షెడ్

**82.** మనదేశంలో మొదటిసారిగా 'స్థానిక సంస్థల ఎన్నికలు' అనే భావన ఏ సంవత్సరంలో ఏర్పడింది?

1) 1880 2) 1882 3) 1884 4) 1886

**83.** ఎన్నో రాజ్యాంగ నిబంధన ప్రకారం రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధిస్తారు?

1) 352 2) 354 3) 356 4) 358

**84.** రాజ్యాంగ పరిషత్ 'జనగణమన' గీతాన్ని భారతదేశ జాతీయ గీతంగా ఏ తేదీన ఆమోదించింది?

1) 26 జనవరి 1950 2) 26 నవంబర్ 1950

3) 15 ఆగస్టు 1947 4) 24 జనవరి 1950

**85.** భారత జాతీయ కాంగ్రెస్ తొలి మహిళా అధ్యక్షురాలు ఎవరు?

1) అనిబీసెంట్ 2) సరోజినీ నాయుడు

3) అన్నాచాంది 4) ఇందిరాగాంధీ

**86.** భూమిపుత్రుల ఆసక్తులను రక్షించాలనే భావన దేనిలోని అంతర్భాగం?

1) మతతత్వం 2) ప్రాంతీయతత్వం

3) భాషాతత్వం 4) ఏదీకాదు

**87.** 1988లో ఐక్యరాజ్యసమితి సాధారణ సభ ఏ అంశంపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించింది?

1) తీవ్రవాదం 2) నిరాయుధీకరణ

3) పేదరికం 4) మానవ హక్కులు

**88.** కింది వాటిలో ఆర్థిక కార్యకలాపాల చక్రీయ ప్రవాహానికి చెందనిది ఏది?

1) భాటకం 2) వడ్డీ

3) వేతనాలు 4) పొదుపు

**89.** సాంఘిక, ఆర్థికాభివృద్ధి అంశాలపై చేసిన ఖర్చును ఏమంటారు?

1) అభివృద్ధి వ్యయం 2) అభివృద్ధేతర వ్యయం

3) రాబడి వ్యయం 4) మూలధన వ్యయం

**90.** కింది వాటిలో ఆదాయ అసమానతలను తెలుసుకోవడానికి ఉపయోగపడేది ఏది?

1) పంపిణీ రేఖ 2) డిమాండ్ రేఖ

3) లారెంజ్ వక్రరేఖ 4) సప్లయ్ రేఖ

**91.** మానవాభివృద్ధి సూచీని ఏ సంస్థ నిర్మిస్తుంది?

1) UNDP 2) NSSO

3) UNA 4) CSO

**92.** ఎన్నో పంచవర్ష ప్రణాళికా కాలంలో కనీస అవసరాల కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు?

1) రెండు 2) నాలుగు

3) అయిదు 4) ఏడు

**93.** భారతదేశంలో ద్రవ్యోల్బణం అత్యధికంగా ఏ సంవత్సరంలో నమోదైంది?

1) 1988-89 2) 1989-90

3) 1990-91 4) 1991-92

**94.** స్వాతంత్ర్యానికి పూర్వం భారత ఆర్థిక వ్యవస్థ ఎలా ఉండేది?

1) అత్యంత బలహీనంగా

2) స్వయం సమృద్ధిగా

3) పూర్తి పరాధీనంలో

4) అత్యంత బలంగా

**95.** ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల కనిష్ఠ సభ్యుల సంఖ్య?

1) 1 2) 2 3) 3 4) 4

**96.** ఉత్పత్తి దారులు, వినియోగదారుల మధ్య

అంతశ్చర్య ద్వారా ధర నిర్ణయం జరిగే ఆర్థిక వ్యవస్థ ఏది?

1) పెట్టుబడిదారీ వ్యవస్థ
2) మిశ్రమ వ్యవస్థ
3) మార్కెట్ వ్యవస్థ
4) సామ్యవాద వ్యవస్థ

**97.** 'సర్వాంగీకారం కలిగినదే ద్రవ్యం' అని ద్రవ్యానికి నిర్వచనం ఇచ్చిన ఆర్థికవేత్త ఎవరు?

1) రాబర్ట్‌సన్ 2) సెలిగ్‌మేన్
3) వాకర్ 4) కీన్స్

**98.** కింది వాటిలో సాంఘిక సూచీ కానిది ఏది?

1) ఆయుఃప్రమాణం 2) జనన రేటు
3) శిశు మరణాల రేటు 4) ఉపాధిలో పెరుగుదల

**99.** కింది వాటిలో ప్రత్యక్ష పన్ను కానిది?

1) సంపద పన్ను 2) ఆదాయ పన్ను
3) అమ్మకం పన్ను 4) లాభాల పన్ను

**100.** రూపాయి నోటును జారీ చేసేది?

1) ఆర్థిక మంత్రిత్వ శాఖ 2) రిజర్వ్ బ్యాంక్
3) రాష్ట్ర ప్రభుత్వం 4) వాణిజ్య బ్యాంక్

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 4 | 2) 2 | 3) 3 | 4) 2 | 5) 1 |
| 6) 2 | 7) 1 | 8) 4 | 9) 3 | 10) 2 |
| 11) 3 | 12) 1 | 13) 3 | 14) 2 | 15) 3 |
| 16) 2 | 17) 4 | 18) 2 | 19) 3 | 20) 1 |
| 21) 4 | 22) 4 | 23) 4 | 24) 1 | 25) 1 |
| 26) 2 | 27) 1 | 28) 1 | 29) 3 | 30) 1 |
| 31) 3 | 32) 3 | 33) 3 | 34) 1 | 35) 4 |
| 36) 3 | 37) 2 | 38) 4 | 39) 2 | 40) 1 |
| 41) 2 | 42) 2 | 43) 4 | 44) 3 | 45) 2 |
| 46) 1 | 47) 4 | 48) 2 | 49) 4 | 50) 2 |
| 51) 1 | 52) 4 | 53) 3 | 54) 2 | 55) 4 |
| 56) 4 | 57) 3 | 58) 3 | 59) 2 | 60) 1 |
| 61) 3 | 62) 2 | 63) 1 | 64) 3 | 65) 2 |
| 66) 1 | 67) 2 | 68) 4 | 69) 1 | 70) 4 |
| 71) 4 | 72) 2 | 73) 1 | 74) 2 | 75) 4 |
| 76) 2 | 77) 1 | 78) 4 | 79) 1 | 80) 3 |
| 81) 2 | 82) 3 | 83) 3 | 84) 4 | 85) 1 |
| 86) 2 | 87) 2 | 88) 4 | 89) 1 | 90) 3 |
| 91) 1 | 92) 3 | 93) 4 | 94) 2 | 95) 2 |
| 96) 1 | 97) 2 | 98) 4 | 99) 3 | 100) 1 |

www.sakshieducation.com